ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి

స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాలు, మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- సాక్షి, నెట్ వర్క్


దేవరకొండ : జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్


మిర్యాలగూడ : జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


నాగార్జునసాగర్ : జగ్జీవన్‌రామ్ జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి


మిర్యాలగూడ టౌన్ : ఆర్డీఓ కార్యాలయంలో..


మిర్యాలగూడ అర్బన్ : మోటార్ వెహికిల్ యూనియన్ ఆధ్వర్యంలో..


మాడుగులపల్లి : జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ శ్రీవిద్య


చింతపల్లి : వింజమూరులో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు


పెద్దఅడిశర్లపల్లి : గుడిపల్లిలో..


హాలియా : జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు


త్రిపురారం : తహసీల్దార్ కార్యాలయంలో..


పెద్దవూర : తహసీల్దార్ కార్యాలయంలో..


దేవరకొండ : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


డిండి: ఎంపీడీఓ కార్యాలయంలో..


మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం

మిర్యాలగూడ టౌన్ : ఫెయిత్ బంజారా అనాథ ఆశ్రమ నిర్వాహకులు, పాస్టర్ ధీరావత్ హన్యానాయక్ తల్లి బొడమ్మ జ్ఞాపకార్థంగా పట్టణంలోని దుబ్బతండా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రమాబాయిలతో పలు వురు స్థానికులు, విద్యార్థు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

పెద్దవూర: విద్యుదాఘాతానికి గురై ఆవు మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని కుంకుడుచెట్టుతండాలో చోటు చేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం తండాకు చెందిన రమావత్ సర్దార్ తనకున్న పశువులను మేపటానికి సమీప వ్యవసాయ పొలాల్లోకి తోలుకొని వెళ్లాడు. అప్పటికే తెగి ఉన్న విద్యుత్ తీగను మేసుకుంటూ వచ్చిన ఆవు తాకడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన ఆవు విలువ రూ.50వేలు ఉంటుందని, వ్యవసాయమే జీవనాధారంగా బతుకున్న తనకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు.

జన జాతర మహాసభను విజయవంతం చేయాలి

కొండమల్లేపల్లి : హైదరాబాద్‌లోని తుక్కుగూడలో శనివారం నిర్వహించే కాంగ్రెస్ పార్టీ జన జాతర మహాసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. మహాసభకు కొండమల్లేపల్లి మండలంలోని ఆయా గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లాలని వారు పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ అధ్యక్షుడిగా అశోక్


నియామక పత్రం అందుకుంటున్న అశోక్

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బి గ్రేడ్ పట్టణ అధ్యక్షుడిగా ఆడోత్ అశోక్‌ను నియమిస్తూ శుక్రవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి. శ్రవణ్‌కుమార్ ఉత్తర్వులను జారీ చేశారు. అనంతరం హైదరాబాద్ కార్యాలయంలో ఆ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆడోత్ అశోక్ మాట్లాడారు. తన నియమకానికి సహకరించిన ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగిరెడ్డి, తెలంగాణ ప్రదేశ్ సేవదళ్ మహిళా సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు శకుంతలరెడ్డిలతో పాటు పట్టణ, మండల, జిల్లా, రాష్ట్ర నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

చెరువులను నింపి ప్రజల దాహార్తిని తీర్చాలి

వేములపల్లి : సాగర్ ఎడమకాల్వ నీటితో చెరువులను, కుంటలను నింపి ప్రజల దాహార్తిని తీర్చాలని బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాగర్ ఎడమకాల్వను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, ఎంపీటీసీ నంద్యాల శ్రీరాంరెడ్డి, నాయకులు కట్టా మల్లేష్‌గౌడ్, వెంకన్న, శ్రీనివాస్, రాము, లక్ష్మయ్య, వెంకట్‌రెడ్డి, పకీరయ్య, పుట్టల సందీప్, పాల్, రైతులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం కరపత్రం ఆవిష్కరణ


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

మిర్యాలగూడ అర్బన్: మహనీయుల జయంతుల సందర్భంగా ఈనెల 13న కేవీపీఎస్ ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించనున్న రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమడాల పరశురాములు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు మల్లయ్య, కాంతయ్య, నాయకులు క్రాంతి, రణదీవే రమేష్ తదితరులున్నారు.

బీజేపీ గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శిగా కోటేష్

అడవిదేవులపల్లి : బీజేపీ గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శిగా మండలానికి చెందిన పానుగోతు కోటేష్‌ను నియమించారు. శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాలాజీ నాయక్ కోటేష్‌కు నియామక పత్రం అందజేశారు. తన నియామకానికి అన్ని విధాలుగా సహకరించిన జిల్లా అధ్యక్షులు వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు బాలాజీనాయక్‌కు కోటేష్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

డీసీసీ కార్యదర్శిగా శేఖర్‌రెడ్డి



డిండి : మండల పరిధిలోని కందుకూర్ గ్రామానికి చెందిన ఎల్ శేఖర్‌రెడ్డిని డీసీసీ కార్యదర్శిగా నియమించినట్లు డీసీసీ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తన నియామనికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

రేపు ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష

డిండి : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి ఈనెల 7న ప్రవేశ పరీక్ష ఉంటుందని పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.కర్నాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆరో తరగతి ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులకు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలు, 7వ తరగతి నుంచి 10వ తరగతి ప్రవేశ విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష పదవికి రాజీనామా

త్రిపురారం : మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామ పంచాయతీకి చెందిన బహునూతుల నరేందర్ త్రిపురారం మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్ష పదవికి శుక్రవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని మాజీ మంత్రి కేటీఆర్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర నాయక్‌కు పంపినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభిమానంతో పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిపారు.

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజీనామా

మండల కేంద్రానికి చెందిన నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డితో కలసి రాగడప గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మండల మహిళ అధ్యక్షురాలు మాధాధన లక్ష్మీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అవిరెండ్ల సైదులు, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షురాలు రాయవరపు సరిత, పలు గ్రామాల మాజీ సర్పంచ్‌లు బీఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు ఆ పార్టీ సభ్యత్వానికి, పార్టీకి రాజీనామా చేశారు.

నేడు ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీఆర్‌ఎస్ దీక్ష

మిర్యాలగూడ : వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వడంతోపాటు రైతులకు రూ.25వేలు పంట నష్ట పరిహారం చెల్లించాలని, సాగర్ ఎడమకాల్వ ద్వారా నీటిని విడుదల చేసి చెరువులను నింపి ప్రజలకు తాగునీటిని అందించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట దీక్ష చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దీక్ష కార్యక్రమానికి బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

దేవరకొండ : రైతు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం సత్యాగ్రహ దీక్ష చేపట్టనున్నట్లు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరువు నెలకొన్న గ్రామాల్లో పంట నష్టం వివరాలు సేకరించి రైతులకు ఎకరానికి రూ.25వేలు పరిహారం చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఎకరానికి రూ.15వేలు రైతుబంధు ఇవ్వాలని పేర్కొన్నారు.

మినా ఇంజనీరింగ్ కళాశాలలో జాబ్ మేళా


ఉద్యోగానికి ఎంపికైన విద్యార్థినులతో అధ్యాపకులు, కంపెనీ ప్రతినిధులు

మిర్యాలగూడ : పట్టణంలోని మినా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో హైదరాబాద్‌కు చెందిన జన్ టెక్నాలజీస్ లిమిటెడ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఆధ్వర్యంలో శుక్రవారం జాబ్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఎండీ మహమ్మద్‌అలీ మాట్లాడుతూ కంపెనీ హెచ్‌ఆర్ రిక్రూటర్ మంగులాల్ ఆధ్వర్యంలో వివిధ విభాగాల్లో నిర్వహించిన ఇంటర్వ్యూలో 41మంది మినా మహిళ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినిలు ఉద్యోగ ప్రక్రియకు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థినులను ఆయన అభినందించగా కళాశాల డైరెక్టర్ షహలాబుతుల్ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సునీత, వైస్ ప్రిన్సిపాల్ వాణి, టాస్క్ కోఆర్డినేటర్ ఫయాజ్, మహేష్, పూజా, భారతి, కరుణాకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- సాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

హాలియా : రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి సమప్రాధాన్యం ఇస్తుందని నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అనుముల మండలంలోని మధారిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ సర్వర్ ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులకు ఏర్పాటు చేసిన రంజాన్ తోఫా దుస్తులను ముస్లింలకు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ యడవెల్లి అనుపమానరేందర్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పిల్లి చంద్రకళ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, నాయకులు రిక్కల సుధాకర్‌రెడ్డి, వెంకటేష్ గౌడ్, ముస్లిం సోదరులు తదితరులు ఉన్నారు.

త్రిపురారంలో ఇఫ్తార్ విందు

త్రిపురారం : రంజాన్ సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మసీద్‌లో ముస్లిం సోదరులకు త్రిపురారం మాజీ సర్పంచ్ శుక్రవారం ఇఫ్తార్ విందు చేర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు ఫలహారాలు అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు దస్తగిరి, త్రిపురారం గ్రామ శాఖ అధ్యక్షుడు జంగిలి శ్రీనివాస్ ముస్లిం పెద్దలు తధితరులు పాల్గొన్నారు.


హాలియా : ముస్లింలకు తోఫా పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

త్రిపురారం : కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు గ్రామ స్థాయిలో కలసికట్టుగా పనిచేయాలని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని దుగ్గెపల్లి, కంపాసాగర్, రూప్ల తండా, అప్పలమ్మ గూడెం గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌కు రాజీనామ చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. మండల కేంద్రానికి చెందిన కొందరు వ్యాపారులు విద్యుత్ తీగలు ఇంటి పై నుంచి ఉన్నాయని మార్చాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. సమస్యను సంబంధ అధికారులతో చర్చించి పరిష్కారిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చి రెడ్డి, ఎంపీపీ అనుముల పాండమ్మ, ఐఎన్‌టీయూసి జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షడు ధనావత్ భాస్కర్ నాయక్, ఎంపీపీ గౌరవ సలహాధారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవి కుమార్, అంబటి రాము, అనుముల నర్సి రెడ్డి, ఆలంపల్లి జానయ్య, సలికంటి బాలకృష్ణ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


త్రిపురారం : రామచంద్రయ్యను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్నట్లు ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

తాగునీటికి ఇబ్బందులు కలగొద్దు

మిర్యాలగూడ అర్బన్ : వేసవిలో బంకుకు వచ్చే వారికి తాగునీటికి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకే చలి వేంద్రం ఏర్పాటు చేస్తున్నామని మిర్యాలగూడ సబ్‌జైల్ సూపరిండెంట్ లక్ష్మణ్‌బాబు అన్నారు. శుక్రవారం పట్టణంలోని జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంకులో చలివేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు నరేష్, రామకృష్ణ, నర్సింహ, సుబ్బరాజు, కోటిరెడ్డి, మల్లేశ్వర్‌రావు తదితరులున్నారు.

శాస్త్ర పాఠశాల వార్షికోత్సవం


నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

మిర్యాలగూడ : పట్టణంలోని హౌసింగ్‌బోర్డులోని శాస్త్ర పాఠశాల మూడో వార్షికోత్సవాన్ని క్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ముఖ్య అతిధిగా ఎంఈఓ బాలాజీనాయక్ హాజరై మాట్లాడారు. అనంతరం జబర్దస్త్ హైపర్ ఆది, కెవ్వు కార్తీక్‌లు తమ హాస్యంతో అందరిని అలరించగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో శాస్త్ర గ్రూప్ విద్యా సంస్థల చైర్మన్ మైనం చంద్రశేఖర్ పాఠశాల కరస్పాండెంట్ పి.శ్రీధర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పి.సింధు, డి.మోహన్‌కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

చందంపేట : కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. నేరెడుగొమ్ము మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిగా హాజరై మాట్లాడారు. మండలంలో డీ ఫారెస్టు పట్టా భూముల సమస్యను, నక్కలగండి ప్రాజెక్టు పూర్తికి సాధ్యమైనంత త్వరగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే బలమని, పాత, కొత్త వారు అంతా కలిసికట్టుగా పనిచేసి నియోజవర్గంలో అత్యధిక మెజార్టీని ఇవ్వాలని తెలిపారు. జెడ్పీటీసీ కేతావత్ బాలునాయక్, బీఆర్‌ఎస్ నాయకులు కొండల్‌రెడ్డి, మండల కో–ఆప్షన్ సభ్యుడు పాషాలు కాంగ్రెస్‌లో చేరగా వారికి జానారెడ్డి పార్టీ కండువాలను కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్యగౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల నుంచి బీఆర్‌ఎస్ పార్టీనుంచి 400లకు పైగా కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్‌లు జాలా నర్సింహారెడ్డి, శ్రీశైలం యాదవ్, ఎంపీటీసీలు యుగేందర్‌రెడ్డి, బిక్కునాయక్, నాయకులు పాపానాయక్, బస్వారెడ్డి, గడ్డం వెంకటయ్య, ఆలంపల్లి నర్సింహ, దేవేందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ మంత్రి జానారెడ్డి

మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

మిర్యాలగూడ: మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక చిన్న మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ, నాగార్జునసాగర్ ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్‌రెడ్డి, నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలోనే మైనార్టీలకు రక్షణ కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, రామలింగయ్య, దైద సంజీవరెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, పొదిల శ్రీనివాస్, ఎండి.సలీం, ఎండి.ఆరీఫ్, ఎండి.జాని, మోయిజ్, చలపతిరావు, జగ్గారెడ్డి, మహబూబ్‌అలీ, అర్జున్, చాంద్‌పాషా పాల్గొన్నారు.

బాసోనిబావితండాలో వైద్యశిబిరం

పెద్దవూర : మండలంలోని కోమటికుంటతండా గ్రామ పంచాయతీ పరిధిలోని బాసోనిబావితండాలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎంఓ దుర్గయ్య మాట్లాడుతూ తండాలో ప్రజలు విషజ్వరాలతో బాధపడుతున్నట్లు తెలియడంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తండాలో 14మంది జ్వర పీడితులు, 36మందికి రక్త నమూనాలను సేకరించి జిల్లా ఆస్పత్రికి పంపించినట్లు, మరో 40మంది సాధారణ జ్వరాలు, ఒళ్లు నొప్పులతో బాధపడుతున్నట్లు వీరికి పరీక్షలు నిర్వహించామని, మొత్తం 85మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ నగేష్ , సిబ్బంది వాసుదేవరెడ్డి, ఏఎన్‌ఎం కె.విజయలక్ష్మీ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ప్రవీణ్, ఉమేష్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : పాఠశాల దశలోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని లక్ష్య సాధనకు కృషి చేయాలని మండల విద్యాధికారి తరి రాము అన్నారు. శుక్రవారం మండలంలోని అల్వాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవానికి హాజరై మాట్లాడారు. విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ వేణుగోపాల్‌రెడ్డి విద్యార్థులకు రూ.35వేల వ్యయంతో అందించిన స్పోర్ట్స్ డ్రెస్సులను పంపిణీ చేశారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఫణికుమార్, పాఠశాల హెచ్‌ఎం రాపోలు పరమేష్, నోడల్ అధికారి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పెంకీసు పాపిరెడ్డి, వడ్డేపల్లి వెంకటేష్, బిక్షారెడ్డి, పరశురాం, ఆవుల మధుసూదన్, సత్యనారాయణ, సైదులు, శేఖర్, బాలకృష్ణ, విజయలక్ష్మి పాల్గొన్నారు.


అల్వాలలో విద్యార్థులతో ఎంఈఓ తరిరాము

పంచాంగాన్ని ఆవిష్కరించిన మంత్రి


పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ రూరల్: నల్లగొండ పట్టణంలోని ఆర్జాల బావి భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన క్రోధినామ సంవత్సర ఉగాది పంచాంగాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

రామగిరి (నల్లగొండ): పట్టణంలోని శ్రీనివాసనగర్ కాలనీలో భక్తాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్‌గౌడ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

'బీజేపీకి మరోసారి అవకాశం ఇవ్వండి'

నల్లగొండ టూటౌన్: ప్రపంచ దేశాల్లో భారత్‌ను అగ్రగామిగా నిలిపిన నరేంద్రమోదీ మూడోసారి ప్రధానమంత్రి కావడానికి బీజేపీకి మరో అవకాశం ఇవ్వాలని బీజేపీ నల్లగొండ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో వాకర్స్‌ను కలిసి తనకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీజేపీ గెలువబోయే 400 ఎంపీ సీట్లలో నల్లగొండ కూడా ఒకటి ఉండేలా తనను ఆశీర్వదించాలని కోరారు. తనను ఎంపీగా గెలిపిస్తే కేంద్రం నుంచి అధిక నిధులు తెచ్చి నల్లగొండ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో వాకర్స్ సభ్యులు గుండెబోయిన లింగయ్య, అలుగుబెల్లి ప్రతాప్‌రెడ్డి, గోవర్ధన్, జగన్మోహన్‌రావు, సంజీవరెడ్డి, చింతపల్లి వెంకన్న, బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బండారు ప్రసాద్, దాయం భూపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కంకణాల నాగిరెడ్డి, బొజ్జ నాగరాజు, గుర్రం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.